# స్థితి

—రమణమూర్తి

"అమ్మాయి కనబడితే ఎందుకంతలా సిగ్గుపడతావూ...?" అని వెక్కిరిస్తాడు. నడుస్తూ నడుస్తూ నా కళ్లను అటువేపు త్రిప్పి నా ముఖాన ప్రతిష్ఠితమైన వివేకానందుని భంగపరుస్తాడు.

నా పుస్తకమ్మీద అమ్మాయి బొమ్మను వుంచి నాతో గిల్లికజ్జా పెట్టుకుంటాడు.

యూనివర్సిటీని 'యోనివర్సిటీ' అని నన్ను దిగ్భ్రాంతపరుస్తాడు. ఇలా అని పెద్ద థీసెస్సొకటి వాలాయిస్తాడు.

ఆ బ్రహ్మాస్త్రాన్ని ఒక ఈక్వేషన్ లోకి కుదించి — 'అందంగా నీలిన రతీదేవి కన్ను, కనురెప్పలు' అనేసి నా ముఖంవైపు చూస్తాడు.

ఉదయాన్నే రహస్యంగా లేచొచ్చి - నా దుప్పటి మీద స్వప్నం చిత్రించిన జీవ పటాలకోసం వెతికి ... ఉలికి ఉలికిపడతాడు.

సిగ్గు
ప్రేమ
గౌరవం
భక్తి... ఇది సీక్వెన్సు అని నన్ను దరిచేరుస్తాడు.

తను ఆమె కాళ్లమీద పడి నమస్కరించాడంటే - ఇంద్రియాలు అలసిపోయి సొమ్మసిల్లిన అనుభూతిని పొందుతూ, ఆ అనుభూతితో సృష్టిలో తనూ ఒకడనై యున్నాననే తెలియని రహస్యమయమైన ప్రదేశాలకు వెళ్లి 'తాదాత్మ్యం' పొందుయుంటాడు' అని నన్ను సమాధానపరచి ఆశ్చర్యపోనిస్తాడు.

తనని ధ్వనియనీ... పదమనీ, పలుకనీ, ప్రవాహమనీ పొయెట్రీని ఫిలాసాపిస్తాడు.

స్వచ్ఛంగా కన్నులు స్రవించిన ప్రతి నెచ్చని నీటిబొట్టులోను పవిత్రమైన ఆమె మూర్తిత్వం వుందంటాడు.

ప్రపంచంలోని ఈమె దృశ్యాన్ని నా కళ్లముందు పరచి... వస్తున్న దుఃఖాన్ని ఆపుకోవద్దంటాడు.

ఇతనొక తుపాన్ లాంటి వాడని అనుకున్నందుకు క్షంతవ్యుణ్ణే!

** ** **

స్త్రీకున్నంత సౌందర్యం పురుషునికుండదు కదూ...? అతని అనుమానం.

బహుశః సౌందర్య ప్రదేశాల గురించి మాటాడుతున్నాడేమోనని-

'యోనినీ, వక్షాలనీ వెనక్కి త్రిప్పి 'చూడు' అనన్నాను నా ఫాంటసీని నేనే శంకిస్తూ.

నిజంగా ఇలా ఎక్స్-రే కళ్లతో చూస్తే ప్రపంచంలో రమ్యత ఏముంది? ఒక పిచ్చి(తనపు) జిలుగు తప్ప?

గబగబా దుర్భిణీనొకటి తీసుకొచ్చి- సమర్థనకోసం దాంట్లోంచి చూపెట్టబోయాడు-

అనుభవాల వెంట ఫలితపు తెల్లదనాన్ని ప్రపంచానికందిస్తున్న పండిపోయిన 'వెంట్రుకలు' కనిపించాయి నాకు.

'ఇవిగివిగో చూడు... ఇవి మహాపురుషునివి' అన్నాను. కిసుక్కున నవ్వాడు!

'వృద్ధాప్యంలో కూడా వాడు చూడు... చిలిపితనపు ప్రకృతిని ఇంకా తనలో పలికిస్తూ... అనుభవాన్ని అనుభవిస్తూ... క్షణాలని చదివేస్తూ... ఊహని కావలించుకుంటూ...'

'మోక్షగామి కాడేమో... ఇంకా!' ఉస్సురని నిట్టూర్పొకటి!

మరోసారి కిసుక్కున నవ్వి...! ఈ నవ్వు భూనభోంతరాళాలను కదిపింది-

'అంతటా శూన్యమే అయినప్పుడు,



ప్రథమంలో అంతటా శూన్యమే అయినప్పుడు, సృష్టికర్త స్వీయరతిలోంచి బీజ ప్రతిష్ఠాపన చేశాడు'

ఈసారి నేను నవ్వాను!

నా నవ్వును మనుషొకడు క్రీగంట చూడ్డం చూసి జలదరించాను. అంతా అలుముకున్న తిమిరంలోంచి నల్లని ప్రళయ జ్వాలల పెనుహోరు మధ్య రాలి ఆకులాంటి ఆదిమ జననాంగం లోంచి బీజం ఫలించి పిండమైంది'

నా ఈ నవ్వులు పారదర్శకపు పొరల పొత్తిళ్ల మధ్య శృతించిన ప్రణవ నాద రక్తసొనపు గుర్తులుగా ఘల్లు ఘల్లుమన్నాయి.

** ** **

ఈ నేపథ్యంలోనే

సహజమనీ, సాధారణమనీ, సార్వత్రికమనీ... వివరీత చిత్రాల కోసం పెనుగులాడుతున్న ఆకారాలు కొన్ని కదలాడుతుంటే-

నగలబడి నవ్వుతున్న పిచ్చిమాలోకపు ప్రభువు గొంతు ధ్వనులు మిన్ను ముడుతున్నాయి...

బాధ్యత లేని ఈ నవ్వును చూసి అతని కళ్లు చెమరుస్తున్నాయి...!

** ** **

మహానుభవపు ధ్వన సముద్రం ముందర విశ్వవీణ మీటుతుంటూ కూర్చునే సమయం ఆసన్నమౌతోందని సంబరపడుతున్న సమయాన-

నాలోకి రా రమ్మని పిలుస్తూ...

తిమిరోదరపు నొకొకటి మొరాయించింది!

నీ రక్తానికి పోలికే గదా
ఈ రక్తం వెంట కోసం-
తప్పదు-
నీ రక్తాన్ని కాలాన్ని మరగబెట్టు - అని గాంధర్వ గానాన్ని నెట్టుతోంది!

('మో' జగంమంచి భద్రుని జాగారణ వేపు తదేకంగా చూసి...)

